జనం.. నీరాజనం


కొత్తచెరువులో ఎమ్మెల్యే బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు


నల్లమాడలో ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

• ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బైక్ ర్యాలీకి విశేష స్పందన

కొత్తచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన విజయవంతంగా సాగిన నేపథ్యంలో ఆయనకు మద్దతుగా మంగళవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన బైక్ ర్యాలీకి జనం అడుగడుగునా నీరాజనం పలికారు. కొత్తచెరువు–బుక్కపట్నం రహదారిలో సంగమేశ్వర స్వామి దేవాలయం వద్ద ఎమ్మెల్యేకు నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భర్త రెడ్డప్పరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ భర్త మటన్ శంకర్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, నాగరాజు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి ఎంపిటిసి సాంబశివారెడ్డి, రఫి, మండల ఉపాధ్యక్షులు అజీజ్, నాయకులు షానేషేట్, టౌన్ కన్వీనర్ భాస్కర్, యల్లప్ప,డీలర్ శీన,పెయింటర్ కేశవ, వెంకట రాముడు, సుబ్బారావు, ఆవుల అశోక్, బాబు, జాకీర్, మారుతి, అయ్యూబ్, పోతిరెడ్డి, రమణారెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ మున్వర్, సింగిల్ విండో అధ్యక్షులు తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బైక్ ర్యాలీ మండలంలోకి ప్రవేశించగానే చౌటకుంట పల్లి, ఎద్దులవాండ్లపల్లి గ్రామాల వద్ద నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను గజమాలలతో సత్కరించి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ర్యాలీ విజయవంతం కావడంతో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సీనియర్ నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ పారకల రామాంజనేయులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పారకల రమణ, వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ రఘునాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు ఏ.గంగిరెడ్డి, సర్పంచ్‌లు రజనీకాంత్‌రెడ్డి, కుళ్లాయప్ప, ప్రసాద్, బొజ్జేనాయక్,నాగరాజునాయుడు, ముక్తాపురం రమణారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, అంజినాయక్, అరవిందరెడ్డి, ఓబిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే

ఓడీ చెరువు: ఓడీ చెరువు మండలం మహమ్మదాబాద్ క్రాస్ నుంచి పుట్టపర్తి సత్యమ్మ గుడి వరకూ నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో జోష్ నింపారు. అమడగూరు, ఓడీ చెరువు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహమ్మదాబాద్ క్రాస్, ఓడీచెరువులో ఎమ్మెల్యేకు మహిళలు హారతులు ఇచ్చారు. గజమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్లు రాజునాయుడు, సూర్యనారాయణరెడ్డి, కోళ్లక్రిష్టారెడ్డి, ఆనందరెడ్డి, అగ్రీ అడ్వైజరీబోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాష, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, శేషరెడ్డి, బాబా పాల్గొన్నారు.

4న కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: యువర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో కర్నూలుకు చెందిన శ్రీ చక్ర ఆసుపత్రి వైద్యుల సహకారంతో జూన్ 4న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాస్, కార్యదర్శి సుకుమార్ తెలిపారు. పట్టణంలోని స్వాతి క్లినిక్‌లో మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శిబిరం నిర్వహించనున్నామని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ కోశాధికారి రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ జయరాం, సభ్యులు పోలా ప్రభాకర్, చాంద్‌బాషా, కుమార స్వామి, కోటేశ్వరరావు, రమేష్ బాబు, బండి నాగేంద్ర, నామాల శ్రీనివాసులు, ఓవీ ప్రసాద్, శీలం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

ధర్మవరం: ధర్మవరం మున్సిపాలిటీలో బుధవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ యర్రగుంట్ల భాగ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు జరిగే కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

నేడు ఉచిత గుండె వైద్యశిబిరం

తనకల్లు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతీయ అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ జిల్లా కన్వీనర్ ఇర్ల రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. నారాయణ హృదయాలయ ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు రోగులను పరీక్షిస్తారని, అవసరమైన వారికి శస్త్రచికిత్స చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉరుములు, మెరుపులతో వర్షం

ఓడీ చెరువు: మండల వ్యాప్తంగా మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఉక్కపోతకు గురైన ప్రజలకు వర్షంతో ఉపశమనం లభించినట్లైంది. ముంగారు సేద్యాలకు ఊతం లభించిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





క్లుప్తంగా

కార్మికుల కోసమే సీఐటీయూ ఆవిర్భావం

పుట్టపర్తి టౌన్: కార్మికుల సమస్యలు పరిష్కరించడానికే సీఐటీయూ ఆవిర్భవించిందని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశులు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో సీఐటీయూ 53వ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పైపల్లి గంగాధర్, నాగార్జున, నరశింహులు తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఎన్పీకుంట: ఈ నెల 2న 108 వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటనలో మండల పరిధిలోని ముండ్లవారిపల్లి గ్రామానికి చెందిన 108 పైలట్ ఎం.లోకేష్ తీవ్రంగా గాయపడి కాళ్లు విరిగిన విషయం తెలిసిందే. వైద్యం చేయించుకొని ఇంటికే పరిమితమవడంతో శ్రీసత్యసాయి జిల్లా ఎమర్జెన్సీ సర్వీస్ 108 సిబ్బంది సహకారంతో తమ వంతు సాయంగా రూ.46,000 నగదును పలువురు పైలట్లు మంగళవారం బాధితుడికి కుటుంబ సభ్యులకు అందించారు. లోకేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సిమెంట్ బస్తాల పంపిణీ

నల్లమాడ: మండలంలోని దొన్నికోట పంచాయతీలో మంగళవారం జగనన్న గృహ నిర్మాణ 52 మంది లబ్ధిదారులకు 650 సిమెంట్ బస్తాలు పంపిణీ చేశారు. ఇంజనీరింగ్ సహాయకులు నిరంజన్, నాయకులు నాగరాజు నాయుడు, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, రామక్రిష్ణ, గెంగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ముదిగుబ్బ: క్రిష్ణాపురం క్రాస్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు.. అనంతపురానికి చెందిన అనితరాణి, నాగదేవి తమ సొంత పనులపై ముదిగుబ్బకు ద్విచక్రవాహనంలో వస్తున్నారు. ఎదురుగా వచ్చిన టిప్పర్‌ను ఢీ కొనడంతో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. అనితరాణికి కాలు విరగగా, నాగదేవికి తీవ్రగాయాలయ్యాయి. 108లో బత్తలపల్లి ఆర్‌డీటీ ఆసుపత్రికి తరలించారు.

బాలిక మృతి

ముదిగుబ్బ: బ్రహ్మదేవరమర్రి గ్రామానికి చెందిన నారాయణస్వామి కుమార్తె అర్థిక (16) బత్తలపల్లిలోని ఆర్‌డీటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనారోగ్య సమస్యతో ఈనెల 28న అర్థిక ఇంట్లో ఊజీ మాత్రలు మింగింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం బత్తలపల్లి ఆర్‌డీటీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బాలిక మృతి చెందింది.

జగన్ పాలన దేశానికే ఆదర్శం


మాట్లాడుతున్న బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: సీఎం వైఎస్ జగన్ పాలన దేశానికే ఆదర్శనమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు కేఎస్ బాహుద్దీన్, స్టేట్ లీగల్ సెల్ నాయకులు లింగాల లోకేశ్వరెడ్డి, సీనియర్‌నాయకులు బత్తల ఆదినారాయణ, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో ఓ బూటకం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

• ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: చంద్రబాబు మేనిఫెస్టో ఓ బూటకమని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి, అందులో ఉన్న ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. నియోజకవర్గంలో 93 సచివాలయాలను నిర్మించామని, ఒక్కో సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రం,హెల్త్ సెంటర్ నిర్మించుకుంటున్నామన్నారు. వీటి ద్వారా పాలనను ప్రజల చెంతకే తెచ్చామన్నారు. రూ. 2 లక్షల కోట్లకు పైగా డి.బి.టి ద్వారా నేరుగా లబ్ధిదారులకు ఖాతాలో జమ చేశామన్నారు. 2014 ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోను ఆ తర్వాత కానరాకుండా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, ఆయన మాటలను మళ్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

కదిరి అర్బన్: నాలుగేళ్లుగా పేదల కళ్లలో ఆనందం కనపడుతోందని, అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జనరంజక పాలనే కారణమని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనకు నాలుగేళ్లు పూర్తి అయినందున కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సంక్షేమ పథకాలతో లబ్ధిపొంది సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు కృపాకర్‌రెడ్డి, సర్పంచ్ రజనీష్‌రెడ్డి, విశ్వనాథ్, కరుణాకర్‌రెడ్డి, బాబ్జాన్, నారాయణ నాయక్, చలపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సెల్వి సాల్మన్

ధర్మవరం అర్బన్: ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సెల్వి సాల్మన్ తెలిపారు. పట్టణంలోని ఆసుపత్రిలో మంగళవారం పీసీపీఎన్‌డీటీ చట్టంపై డివిజన్‌స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మవరం డివిజన్‌లో 10 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. ఆయా సెంటర్లపై వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పోలీసు డిపార్ట్‌మెంట్ల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని వివరించారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపినట్లు తెలిస్తే చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లను సైతం సీజ్ చేస్తామని తెలిపారు. మెడికల్ స్టోర్స్‌లో అబార్షన్ పిల్స్, అబార్షన్ కిట్లు అమ్మకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పద్మలత, వైద్యులు వెంకటేశ్వర్లు, నజీర్, శ్రావణి, వైద్య సిబ్బంది, రోటరీక్లబ్ సభ్యులు, అన్నమయ్య సేవా మండలి సభ్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుకు నాణ్యమైన విత్తనం

పుట్టపర్తి టౌన్: రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బుక్కపట్నం మండలం గూనిపల్లిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో విత్తన వేరుశనగ కాయలను ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 416 రైతు భరోసా కేంద్రాల్లో 20 వేల క్వింటాళ్ల వేరుశనగ కాయలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సనావుల్లా అన్నపూర్, సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలపడాలి’

రామగిరి: ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలపడాలని పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ కోరుకున్నారు. మంగళవారం మండలంలోని నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ మహానాడులో ఆపార్టీ నాయకులు జగన్ నామస్మరణ చేస్తున్నారని, అందులో ఎంతసేపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించే చర్చ జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో బడుగుబలహీన వర్గాల పక్షపాతి అయిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కురుబ ముత్యాలప్ప, నాయకులు పాల్గొన్నారు.

2న వైఎస్సార్ యంత్రసేవా మెగా మేళా

కనగానపల్లి: పుట్టపర్తిలో జూన్ 2న వైఎస్సార్ యంత్ర సేవా పథకం మెగా మేళా– 2 నిర్వహిస్తున్నట్లు ఏఓ కృష్ణకుమారి తెలిపారు. స్థానిక ఏఓ కార్యాలయంలో మంగళవారం ఆమె రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద ఆర్బీకేల ద్వారా క్లస్టర్ హైరింగ్ సెంటర్లలోని రైతులకు సబ్సిడీతో యంత్ర పరికరాలు అందిస్తోందన్నారు. రెండో విడత కింద మంజూరైన ట్రాక్టర్లను రైతులకు అందించేందుకు పుట్టపర్తిలో మెగా మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.